VICTORY

విక్టరీ

# అక్షరయాత్ర

## సాహిత్య వ్యాసాలు మరికొన్ని...



నండూరి రామమోహనరావు

# అక్షరయాత్ర

## సాహిత్య సాహిత్యేతర వ్యాస సప్తతి


నందూరి రామమోహనరావు



సాయి వెంకటేశ్వర బుక్ డిపో

డోర్. నెం. 26-27-77, బాటాషోరూమ్ ఎదురు, గాంధీనగర్,

విజయవాడ - 520 003. ఫోన్ : (0866) 2570192

# అక్షరయాత్ర

సాహిత్య, సాహిత్యేతర వ్యాస సప్తతి

© Ln. I. Ramakumar, PMJF
Immadisetty Akkeswara Rao
Charitable Trust, Vijayawada.

ప్రథమ ముద్రణ
జనవరి 2013

వెల. రూ. **80/-**

**మనవి**

మాచే ప్రచు రించబడిన అన్ని రకముల పుస్తకములు అన్ని ప్రముఖ బుక్ షాపు లలోను, విశాలాంధ్ర మరియు ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచి లలోను లభించును. లభించని యెడల మమ్ములను నేరుగా సంప్రదిం చగలరు. పుస్తకాలలో ఏవైనా లోపాలు, తప్పులు ఉన్నా తెలియ చేసిన తదుపరి ముద్రణలో సరిచేయ గలం. ఏ విషయమైన ఈ క్రింది ఈ మెయిల్‌కు తెలియ జేయవచ్చును.

ramakumar
immadisetty@yahoo.com

మీకు కావలసిన పుస్తకాలకు
SBI online A/c. No.
31712393082
**సాయి వెంకటేశ్వర బుక్ డిపో, విజయవాడ** పేరున జమచేసి, మీకు దగ్గర గల ట్రాన్స్‌పోర్టు వివరాలు తెలుపవలెను.

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
**26-27-77, బాటా షోరూమ్ ఎదురు,**
**గాంధీనగర్, విజయవాడ-520003.**
ఫోన్ : (0866) 2570192, 2570309

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
**ప్లాట్ నెం. 3, 103, 2-4-1085,**
**సాయిలక్ష్మీ నికేతన్, రామకృష్ణా హాస్పటల్ ఎదురువీధి,**
**కాచిగూడ కుమార్ థియేటర్ దగ్గర,**
**నింబోలి అడ్డ, హైదరాబాదు-500027.**
ఫోన్ : (040) 65528228, 24653879
(ఫాక్స్) 24745257, సెల్ : 9346771314

*Published by :* **శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో, విజయవాడ.**

We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.

# ఇదీ వరస

సింహావలోకనం .............................................. 9

## స్మృతిపథం

1. రోజా పూలరెమ్మ ............................................. 12
2. కృష్ణశాస్త్రి కవితామహతి ........................................ 14
3. మార్పు తెచ్చిన మనీషి........................................... 20
4. కర్పూర నీరాజనం ............................................. 22
5. పద్మరాజుగారి "గాలివాన" ..................................... 25
6. హేతువాది కొ.కు. .............................................. 28
7. సుతిమెత్తని కవిత ............................................. 31
8. కవికులతిలకుడు .............................................. 34
9. ఆరిపోయిన చిరునవ్వు.......................................... 36
10. కథక మాణిక్యం ............................................... 37
11. కవితాపుష్పకంలో వైమానికుడు................................. 39
12. గోరాశాస్త్రి ..................................................... 41
13. త్రీ చీర్స్ ........................................................ 43
14. చలనచిత్ర గగనంలో ధ్రువతార ................................. 45
15. మరపురాని మధురగాయకుడు.................................... 47
16. స్వరశిల్పి ........................................................ 52
17. గాన్‌సాహెబ్ ..................................................... 56

## ప్రతిభా పరిమళాలు

18. ఎవర్‌గ్రీన్ హీరో ................................................. 60
19. రైలు తప్పని ప్రయాణికుడు ...................................... 63
20. చిత్రకళాప్రపూర్ణుడు ............................................ 65
21. నాకు తెలిసిన బాపు............................................. 68
22. రమణీయ కథ .................................................. 71

23. డాబాపై కవిరాజు ................................................. 77
24. తనకు తానే సాటి ................................................. 80
25. కథకుడుగా కొండలరావు ............................................ 83
26. సంగీత శకకర్త ...................................................... 86
27. పద్మశ్రీమతి ........................................................ 88
28. తెలిమబ్బు చాటు జాబిలి ............................................ 89
29. గంధర్వగాయని ...................................................... 90

## మందార మకరందాలు

30. మన తెలుగు తల్లి.................................................. 94
31. మహాసంకల్పం ...................................................... 98
32. ఇంటింటి పజ్యాలు ................................................. 107
33. తిలక్ జ్ఞాపకాలు : మరీ పాతవీ, ఆ తరవాతవీ ............. 109
34. రాయప్రోలు వారి తుమ్మెద ........................................ 115
35. శిలామురళి .......................................................... 121
36. ఒక ప్రశంస ......................................................... 123
37. వెన్నెల నీడ......................................................... 124
38. సిరారావు కథలు .................................................. 126
39. ఐ టూ లైకిట్ ...................................................... 128
40. పేరడీతో గారడీ ................................................... 129
41. రాతినేలనుంచి పూలమొక్క.......................................... 132
42. నీలవేణి ............................................................ 134
43. అంతరిక్షంలో తెరిచిన తలుపు ..................................... 135

## సమీక్షా సౌరభాలు

44. చాకుల్లాంటి చాసో కథలు ......................................... 142
45. కూచిపూడి ఆణిముత్యం వెంపటి చిన సత్యం ................... 145
46. శేముషీంద్ర సాహిత్యదర్శిని ....................................... 147
47. జీవితానికి నిర్వచనాలు ............................................. 149
48. మంచి కథల మొహంజొదారో ...................................... 151

## చిత్రశాల

49. "దేవదాసు" చిత్రం : ఒక విశ్లేషణ ............................. 154
50. అపూర్వ చిత్రం బైసికిల్ తీవ్స్ .................................... 160
51. టుమారో ఈజ్ టూలేట్ ........................................ 168
52. మంచి ఫ్రెంచి చిత్రం ........................................... 172

## దూరతీరాలు

53. మహారచయిత మహామనీషి టాల్‌స్టాయ్ ...................... 176
54. టి.ఎస్.ఎలియట్ ................................................ 181
55. పాబ్లో నెరూడా .................................................. 185
56. సాల్‌బెల్లో ........................................................ 187
57. హాస్యానికి హెడ్డాఫీసు మార్క్‌ట్వేన్ ............................. 189
58. ఆస్కార్ వైల్డ్ ...................................................... 192
59. షా ఛలోక్తులు .................................................... 196
60. చాప్లిన్ శతజయంతి ............................................. 200
61. వాల్ట్ డిజ్నీ ....................................................... 208
62. వెన్నెల పాట ...................................................... 211

## వ్యాస విన్యాసం

63. ఆశ–నిరాశ ....................................................... 216
64. మరపురాని మనుషులు ........................................... 220
65. పోస్ట్‌పోన్‌మెంటాలిటీ ............................................ 224
66. హాచ్ఛీ ............................................................. 229
67. అప్పుల కుప్పలు ................................................. 232
68. భామా కలాపం .................................................. 236

## జ్ఞాపకాల జాడలు

69. ఆనాటి కలలేవీ? ................................................. 238
70. కృష్ణశాస్త్రి గారు : కొన్ని జ్ఞాపకాలు ............................. 242

# సింహావలోకనం

ఇది స్వర్ణోత్సవాల సీజన్. స్వతంత్ర భారతదేశానికి ఇది స్వర్ణోత్సవ సంవత్సరం. ఈ మధ్యనే మిత్రులు కొందరు తమ సాహితీస్వర్ణోత్సవాలు జరుపుకున్నారు. నాకూ ఇది స్వర్ణోత్సవ సంవత్సరమే. జర్నలిజంలో ప్రవేశించి సరిగ్గా యాభై ఏళ్లయింది.

కడచిన అయిదు, అయిదున్నర దశాబ్దాలలో నేను నడచి వచ్చిన అక్షరయాత్రా పథాన్ని ఒక్కసారి సింహావలోకనం చేసుకుంటే, దారిపొడుగునా, ఇప్పటికే పుస్తకాలుగా వెలువడిన, వెలువడని కవితలు, అనువాద నవలలు, అనువాద కథలు, బాలబాలికలకు ఉద్దేశించిన రకరకాల రచనలు,వైజ్ఞానిక, తాత్విక గ్రంథాలు, సంపాదకీయ సంకలనాలు కాక, వందలకొలది సాహిత్య వ్యాసాలు, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక, వైజ్ఞానికాది విషయాలపై వ్యాసాలు, పుస్తకసమీక్షలు, చిత్రసమీక్షలు, పీఠికా వ్యాసాలు, రేడియో ప్రసంగ వ్యాసాలు, ఇంకా ఎన్నో....

జర్నలిస్టు కానివాడు సాధారణంగా ఇంత విస్తృతంగా, ఇన్ని రకాల రచనలు చేయవలసిన అవసరం వుండదు. నేను ఏవో నాలుగైదు తప్ప కథలు రాయలేదు, నవలలు అసలే రాయలేదు. కవితలు కూడా ప్రారంభించిన సుమారు పది పన్నెండేళ్లకే విరమించాను. కాని, వృత్తిరీత్యా జర్నలిస్టును, ప్రవృత్తి రీత్యా సాహిత్యాభిరుచి కలవాడిని కనుక, ముఖ్యంగా వృత్తిధర్మంగానే ఇన్ని రకాల కాల్పనికేతర రచనలు చేయవలసి వచ్చింది.

చాలా రచనలు బై లైన్ లేకుండా రాసినవి. మరి చాలా రచనలు రకరకాల మారుపేర్లు – ఎన్., ఆర్., ఎన్నార్, సవ్యసాచి, మధుశ్రీ, ప్రద్యుమ్న, సామగానం సరస్వతీదేవి, శేఖర్, కె.వి. రామచంద్రమూర్తి – ఇలాగ ఎన్నో, నేనే చప్పున పోల్చుకోలేని కలం పేర్లు పెట్టుకుని రాసినవి.

రాసినవన్నీ అమూల్యరచనలు కావు; సమూల్య రచనలూ కావు; కావడానికి వీల్లేదు కూడాను. అయినా, పురావస్తు పరిశోధకుడి లాగ, ఈ మధ్య ఆ లైబ్రరీకి, ఈ లైబ్రరీకి తిరిగి, తాకితే కాగితాలు విరిగి, చిరిగిపోయే పాత పత్రికల సంపుటాల శిథిలాల నుంచి తవ్వితీసి సేకరించగలిగిన రచనలలో నుంచి సంకలించదగిన వాటిని ఏరి, మళ్ళీ

మళ్ళీ వడబోయగా బోయగా ఈ సంపుటం తయారైంది. ఇందులో చేరినవి చేరగా, ఇంకా చేరదగిన వాటిని, చేర్చాలని ఉబలాట పడినవాటిని సేకరించ లేకపోయినందువల్ల, సేకరించినా గ్రంథవిస్తృతి భీతివల్ల, వదలి వేయక తప్పలేదు. అయినా, నష్టం లేదనుకోండి.

అందుచేత ఈ సంపుటం సుమారు అయిదు దశాబ్దాల నా అక్షరయాత్ర సింహావలోకనం. ఇందులో ఎక్కువభాగం నేను గౌరవించే ప్రసిద్ధ వ్యక్తుల మూర్తి చిత్రణలు. తిరిగి అందులో అధికశాతం నేను అభిమానించే సాహితీమూర్తులు. మిగిలిన శాతం నా అభిమాన గాయకులు, చిత్రకారులు, నటులు మొదలైన వారు. వివిధ సందర్భాలలో వ్యక్తుల గురించి కలంచిత్రాలుగా రాసినవి కొన్ని కాగా, పుస్తకాల పీఠికలు, పుస్తకాల సమీక్షలు, విశేష సంచికలనుంచి సేకరించినవి, చలన చిత్ర సమీక్షలు, ఇంకా కొన్ని ఉప్పంటే ఎగిరిపోయేటంత తేలికైన – అంటే లైటర్ వెయిన్ వ్యాసాలు – అన్నీ కలిసి ఈ సంకలనం ఒక పెద్ద కలగూరగంప; రకరకాల రంగురంగుల పూల కదంబం. సందర్భానుసారంగా రాసిన వైనప్పటికి, స్వల్పంగా భాషలోను, మరీ సకృత్తుగా భావాలలోను తప్ప, పెద్దగా మార్పులేమీ చేయలేదు.

కడచిన అయిదు దశాబ్దాల నా జీవిత పథంలో సహజంగానే ఎందరెందరో ప్రముఖులతో, ప్రసిద్ధులతో నాకు వ్యక్తిగత పరిచయాలు ఏర్పడ్డాయి. అది నా అదృష్టం. ఆ స్నేహసౌరభాలు, పరిచయపరిమళాలే నాకు పాథేయాలుగా, ఉపాదేయాలుగా ఉపయోగపడ్డాయి. “బిబ్లికల్ త్రీ స్కోర్ అండ్ టెన్” ఘట్టాన్ని అధిగమించిన ఈ సమయంలో వాటి అక్షరీ కరణలను కొన్నిటినైనా సేకరించి, సంగ్రంథించాలని ఒక చాపల్య వీచిక వీచగా, ఈ పుస్తకం ఆకృతి ధరించింది. దాదాపుగా ఇందులోని వన్నీ పత్రికారచనలే అయినా, ఇది నా వైయక్తిక అభిరుచులకు, అభిమతాలకు, అభినివేశాలకు, అనుభవాల స్మృతులకు నిలువుటద్దంలాంటి సంకలనం. దీని బాగోగుల నిర్ణయం నా పాఠకుల సహృదయతా నికషోపలానికే వదలివేస్తున్నాను.

హైదరాబాదు **నండూరి రామమోహనరావు**

15-12-1997

# స్మృతిపథం

# రోజా పూలరెమ్మ


దేవులపల్లి కృష్ణశాస్త్రి

అది గంధర్వలోకం. ఆ లోకంలో "మధుర సుషమా సుధాగాన మంజువాటి." అందులో ఒక వియోగగీతిక. ఆ వియోగ గీతిక పేరు దేవులపల్లి కృష్ణశాస్త్రి.

మూడు నాలుగు దశాబ్దాల క్రితం కృష్ణశాస్త్రి గారి "కృష్ణపక్షం" సాహిత్య లోకంలో సంచలనం కలిగించింది. ''కవిత్వం అంటే ఇదే'' అని అధునాతనులు ఆకాశాని కెత్తేస్తే, "కవిత్వం అంటే ఇదా? అని సనాతనులు నేలకు దింపేశారు. ఈ భూమ్యాకాశాలమధ్య కృష్ణశాస్త్రిగారి విలక్షణ కవితా విహంగం "నవ్వివోదురుగాక నాకేటి సిగ్గు? నా యిచ్ఛయేగాక నాకేటి వెఱపు?" అని స్వైరవిహారం చేసింది. అప్పటి యువతరంలోని వారెందరో ఆయన భావప్రభావానికి లోనయ్యారు. ఆయనలా కవిత్వం వ్రాయాలనే కాదు. ఆయనలా కనబడాలని కూడా ప్రయత్నించేవారు. పాత కవిత్వం మీద తిరుగుబాటులా విచ్చలవిడిగా పెరిగిన జుట్టు, గ్లాస్గో పంచె, లాల్చీ, వల్లెవాటు, కళ్లకు కాటుక మొదలైన హంగులతో రంగేళీలా తిరిగే ప్రతివాణ్ణీ, భావకవిలా ఉన్నాడే అని జనం అనుకునేలా చేశారాయన. అలా తమను వేషభాషలలో అనుకరించిన వారినే కాబోలు కృష్ణశాస్త్రిగారు వేళాకోళం చేస్తూ.

మెరుగుకళ్లజోళ్లు, గిరజాలు, సరదాలు
భావకవికి లేని వేవిలేవు
కవితయందు దప్ప గట్టివా డన్నింట
విశ్వదాభిరామ వినుర వేమ"

అని వ్రాశారు.

"దేవులపల్లి వంశమున దేవులు పుట్టిరి నేడు" అని చెళ్లపిళ్లవారు ప్రస్తుతించిన కవి పండితుల వంశంలో జన్మించారు కృష్ణశాస్త్రిగారు. ఇటు తెలుగుకవుల మెళకువలు, అటు ఆంగ్ల కవుల కాల్పనికవాదం రెండూ ఆకళించుకుని రచన సాగించారు. కుసుమ సుకుమారమైన పదజాలంతో, అంతకంటె సుకుమారంగా ఊహించిన భావజాలంతో

ఇంద్రజాలం చేశారు. ప్రతిమాటకీ రంగు, రుచి వాసన ఉంటాయని వారి సిద్ధాంతం. మాటమాటనీ సానబట్టి, మెరుగుపెట్టి మరీ వాడారు. వారి కవిత్వంలో వెన్నెలలు విరహవీణా తరళ తరళ తంత్రీగతులతో చలిస్తాయి. ప్రాణసఖుడు పంపిన పల్లకి ప్రణయవల్లకిలా, ప్రసవభర వసంతవల్లికలా, శక్రచాప వక్రరేఖలా, మధుస్వప్న శాఖలా ఉంటుంది. అంతరాంతరము దేవదేవుని అమృతవీణ కాగా, మాట కీర్తనం, మనికి నర్తనం అవుతుంది. ఇలాంటి చిత్రమైన ప్రయోగాలు కొల్లలుగా చేశారు. అందమైన పువ్వుని రేకురేకునా తుంచివేస్తే, ఏమీమిగలనట్లు, అప్పుడప్పుడు కృష్ణశాస్త్రి గారి సమాస సమాహార హారంలోని పదాల రేకులు విడదీస్తే ఏమీ మిగలదు. అలా చేసినవారు ఆయనది అర్థంలేని వ్యర్థకవిత్వమని ఆక్షేపించడం జరిగింది.

ఏదో అందని అందంకోసం, అగుపించని ప్రేయసికోసం, ఇంచుమించు ఆ ప్రేయసి మాదిరిగానే ఉండే భగవంతునికోసం కృష్ణశాస్త్రిగారు పడిన విరహవేదన కవిత్వమైంది. ఆయనకు కవితావస్తువుకంటే కవితాభావమే ముఖ్యం. ఏం చెబుతున్నామనే దానికంటె, ఎలా చెబుతున్నామనేదే ప్రధానం. ఆకలి పాటలుపాడినా, కాకలీస్వరంలోనే పాడారు. కాని శాస్త్రిగారి కవిత్వంలో ఎంత ఆవేదన, అశాంతి, అసంతృప్తి కనిపిస్తాయో జీవితంలో ఆయన అంత రసికుడు, లౌక్యుడు, హాస్య ప్రియుడుగా కనిపిస్తారు. కవిత్వానికి వ్యంగ్యం, ధ్వని ముఖ్యమని ఒక సంస్కృతాలం కారికు డన్నాడు. శాస్త్రిగారి సంభాషణకు కూడా ఈ అలంకారసూత్రం అన్వయిస్తుంది. వేదిక ఎక్కి మాట్లాడుతున్నా, వేదిక దిగి మాట్లాడుతున్నా, రోజా పూల రెమ్మతో కొడుతున్నట్లు, పొడుస్తున్నారో పొగడుతున్నారో తెలియని విధంగా ఉంటుంది.

ఆయన కవితాధార ఎండిపోయినా, కవికుమారుడిలా కనిపించడంమటుకు మానలేదు. తలగడలుగా ఉపయోగించడానికి చాలినన్ని రచనలు ఆయన చేయలేదు. కాని నవ్యసాహిత్యంలో వారికొక ప్రముఖస్థానం గడించి పెట్టడానికి ఆ వ్రాసినవి చాలు.

***(ఆంధ్రప్రతిక - సచిత్రవారపత్రిక "తెలుగువెలుగులు" నుంచి 1959)***

# కృష్ణశాస్త్రి కవితామహతి



దేవులపల్లి కృష్ణశాస్త్రి

**నా** చిన్నతనంలో, అంటే సుమారు 40 ఏళ్ళకిందట మా వూరిలో మా బంధవులొకరి ఇంట గ్రామెఫోన్‌లో ఒకపాట తరచుగా వింటూ ఉండేవాడిని.

కన్నీటి కెరటాల వెన్నెలేలా,
నిట్టూర్పు గాడ్పులో నెత్తావి ఏలా?
ప్రళయ కాల మహోగ్ర భయద జీమూతోరు
గళఘోర గంభీర ఫెళ ఫెళా ర్భటులలో మెరపేలా!

ఇలాసాగే ఈ పాట స్థానం నరసింహారావు గారు రికార్డు ఇచ్చారు. ఆ మాటలు, భావం అర్థం కాకపోయినా, అది రాసిన దెవరో, ఆయన గొప్పతనం ఏమిటో తెలియక పోయినా, స్థానం వారి మధుర కంఠం, ఆ పాట ఫణితి నాలాంటి వాళ్ళని ఎంతో ఆకర్షించేవి. మరి కొంచెం పెద్దయిన తరువాత ఆ పాటలో మాటల సొగసు, విలక్షణమైన పద గుంపనం, భావాల వైచిత్రి బోధపడి, అప్పటికే దేశంలో పేరు మ్రోగుతున్న దేవులపల్లి కృష్ణశాస్త్రి గారిది ఆ పాట అని తెలిసి, దాని మీద మోజు పెరిగింది అలాగే నా చిన్నతనంలో మా వదినగా రొకరు ఒక పాట పాడేవారు

ఒకసారి రావా దేవా
ఒక నిముసమే నేనిక నిలువలేను
ఒకసారి రావా దేవా

ఏ సుఖమేనియు లేక
ఎండి పోయెను బ్రతుకు
జాలివాన చలువ
జల్లుగా నొకసారి –
ఒకసారి రావా దేవా

ఏ మాధురియు లేక
ఏలాగు మనగలను?
తీయతేనియ పాట.
తేటగా నొకసారి
ఒకసారి రావా దేవా!

అని ఇలా నడుస్తుందా పాట, విన్నప్పుడల్లా మనసు పరవశించేది. గుండె లోతులను ఎవరో చల్లగా నిమురుతున్నట్టు, ఎవరో హృదయాంతరాళంలోంచి జీవుని వేదన వెళ్ళబుచ్చుకుంటున్నట్టు అనిపించేది. అదీ కృష్ణశాస్త్రి గారిదేనని మరికొన్నాళ్ల తరువాత గాని తెలియలేదు. ఇలాగే మరో పాట తరచుగా వినబడుతూ ఉండేది.

మధుర నామంబెవరు వినిచిరో
మరగి నిముసము వదలనైతిని
అధమ జీవిక కెటుల దొరకెనో
అంతులేని అమూల్య భాగ్యము

అని. ఇలాగే ఎన్నో కొత్త బాణీ పాటలు మా చిన్నతనంలో అక్కడక్కడా వింటూ ఉండేవాళ్ళం. వాటి రచయిత కృష్ణశాస్త్రి గారని తెలియకుండానే అలాగే విని ఎంతో ఆనందిస్తూ ఉండే వాళ్ళం.

ఆయన పాటలు అప్పటికి బాగా ప్రచారంలో ఉండేవి. వాటిలో ఎక్కువ భాగం బ్రహ్మ సమాజం వారికి ప్రార్థన గీతాలుగా ఆయన వ్రాశారు. వాటికి ఎవరెవరో, కొన్నిటికి బహుశా కవే, స్వయంగా మట్లు కట్టి ప్రచారం చేశారు. అవి దేశంలో చాలా చోట్ల అలా అలా వ్యాప్తిలోకి వెళ్ళాయి. కృష్ణశాస్త్రి గారు కారణజన్ముడని ఈ మధ్య ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి గారు అన్నారు. నా నమ్మకం కృష్ణశాస్త్రిగారు పాటలు రాయడానికే పుట్టి ఉంటారని. ముద్దు కృష్ణగారు తాను సంకలించిన వైతాళికులులో ఒక మాట అన్నారు. పాటలలో కృష్ణశాస్త్రిని దరిజేర గలవారు లేరు అని. అది అక్షరాలా నిజం.

"కలికి పాటల కోయిల కొలము మాది" అని శాస్త్రి గారే రాసుకున్నారు. తెలుగులో మనకి కృతులు, పదాలు, కీర్తనలు, భజనలు రాసిన వారు ఎందరో ఉన్నారు. వారిలో అగ్రశ్రేణి వాగ్గేయ కారులుగా ప్రసిద్ధి పొందిన అన్నమయ్య, క్షేత్రయ్య, రామదాసు, త్యాగయ్యల సరసన నిలపవలసి వస్తే కృష్ణశాస్త్రి గారినే నిలపాలి.

కృష్ణశాస్త్రి గారు వృత్త చ్ఛందస్సులలో, మాత్రాచ్ఛందస్సులలో ఎన్నో పద్యాలు, గీతాలు రాశారు. అవన్నీ ఒక ఎత్తు. ప్రత్యేకించి పాటలు, కీర్తనలు ఒక ఎత్తు. పాట, కీర్తన అనేవి సాహిత్య, సంగీతాల సమాన సమ్మేళనంగా ఉండాలి. దేని బరువూ ఎక్కువ కారాదు. అచ్చులో చదువుకునేటప్పుడు అది శుద్ధ సాహిత్యంగా రంజింప జేయాలి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Aksharayatra**

* * *